
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# మన ప్రజాప్రతినిధి
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :183 మంగళవారం ఏప్రిల్ 28 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# పనిఒత్తిడి ప్రాణాంతకం...



-ప్రపంచవ్యాప్తంగా లక్షల్లో ఉద్యోగుల మరణాలు
-మానసిక ఆందోళనలతో గుండెపోటులు, ఆత్మహత్యలు
-సుస్థిర పనివాతావరణం అత్యవసరం





ఏప్రిల్ 27 (మనప్రజాప్రతినిధి): ప్రపంచవ్యాప్తంగా ఆధునిక ఉద్యోగ వ్యవస్థలు ఎంత వేగంగా మారుతున్నాయో, అదే స్థాయిలో ఉద్యోగులపై మానసిక ఒత్తిడి పెరుగుతోంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ అంతర్జాతీయ కార్మిక సంస్థ తాజా నివేదికలో వెల్లడించిన వివరాలు ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా చూపిస్తున్నాయి. అధిక పనిగంటలు, ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, పనిస్థల వేధింపులు వంటి కారణాలతో ప్రతి సంవత్సరం సుమారు 8.40 లక్షల మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారని ఈ నివేదిక పేర్కొంది. సుదీర్ఘ పనిగంటలు ఉద్యోగుల శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మానసిక స్థితినీ తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. పనిలో నియంత్రణ లేకుండా అధిక బాధ్యతలు, డిమాండ్లు పెరగడం వల్ల ఉద్యోగులు నిరంతర ఒత్తిడికి గురవుతున్నారు. ఈ ఒత్తిడి దీర్ఘకాలంలో గుండె సంబంధిత వ్యాధులు, నిద్రలేమి, డిప్రెషన్ వంటి సమస్యలకు దారితీస్తోంది. పరిస్థితి మరింత తీవ్రమై కొందరు ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు కూడా పెరుగుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఉద్యోగ సంబంధిత మానసిక సమస్యలు కేవలం వ్యక్తిగత ఆరోగ్యాన్ని మాత్రమే ప్రభావితం చేయడం కాదు, సమాజం, ఆర్థిక వ్యవస్థలపై కూడా ప్రభావం చూపుతున్నాయి. ప్రతి సంవత్సరం సుమారు 4.5 కోట్ల పని సంవత్సరాలు ఈ సమస్యల కారణంగా వృథా అవుతున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉత్పాదకతను తగ్గించడమే కాకుండా, సంస్థల పనితీరును కూడా దెబ్బతీస్తోంది. ఆర్థిక పరంగా ఈ నష్టం చాలా పెద్దది. ప్రపంచ స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 1.37 శాతం వరకు ఈ మానసిక ఒత్తిడి కారణంగా నష్టం వాటిల్లుతోందని నివేదిక వెల్లడించింది. దీని వల్ల ప్రభుత్వాలు, సంస్థలు భారీ ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు పెరగడం, ఉద్యోగుల గైర్హాజరు పెరగడం వంటి సమస్యలు మరింత భారాన్ని పెంచుతున్నాయి. ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన ఐఎల్ఓ అధికారి మానల్ అజ్జీ మాట్లాడుతూ, ఆధునిక పని పరిస్థితుల్లో మానసిక, సామాజికపరమైన ఒత్తిడులు అత్యంత కీలక సవాళ్లుగా మారాయని తెలిపారు. ఉద్యోగుల భద్రత, ఆరోగ్య పరిరక్షణను సంస్థలు ప్రాధాన్యంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని, పని ప్రదేశాల్లో సానుకూల వాతావరణం లేకపోతే దీర్ఘకాలంలో తీవ్రమైన పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించారు. ఉద్యోగుల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమగ్ర విధానాలు అవసరం. సరైన పనిగంటలు, విశ్రాంతి సమయం, మానసిక ఆరోగ్యానికి మద్దతు, వేధింపులపై కఠిన చర్యలు వంటి అంశాలను సంస్థలు అమలు చేయాలి. సానుకూల, భద్రమైన పని వాతావరణం ఏర్పడితేనే ఉత్పాదకత పెరుగుతుంది, ఉద్యోగుల సంతృప్తి మెరుగవుతుంది, దీర్ఘకాలిక ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది.

# తెలంగాణ తల్లికి కేసీఆర్ నివాళులు



-బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా
-తెలంగాణ భవన్‌లో రజతోత్సవ ముగింపు కార్యక్రమం
-కేసీఆర్‌కు ఘన స్వాగతం
-తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులు

హైదరాబాద్, ఏప్రిల్ 27 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రజతోత్సవ ముగింపు వేడుకల్లో పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. వేడుకల సందర్భంగా తెలంగాణ ఉద్యమ ప్రయాణాన్ని నేతలు స్మరించుకున్నారు. పార్టీ స్థాపన నుంచి రాష్ట్ర సాధన వరకు జరిగిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ అభివృద్ధిలో పార్టీ పోషించిన పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. అనంతరం తెలంగాణ భవన్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి కేసీఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సాధనకు ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకున్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలంగాణ తల్లి నిలుస్తుందని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి, మధుసూదన చారి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వారు కూడా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ వేడుకలు పార్టీ ఐక్యత, శక్తిని ప్రతిబింబించాయి. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.



# తెలంగాణ కోసం మరోసారి పోరాటం కేటీఆర్ పిలుపు...

-బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందేశం
-ఉద్యమం నుంచి అధికారానికి ప్రయాణం గుర్తు
-రాష్ట్ర రక్షణకు పునరంకితం కావాలని పిలుపు



హైదరాబాద్, ఏప్రిల్ 27 (మనప్రజాప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కీలక సందేశం ఇచ్చారు. ఉద్యమ పార్టీగా ఢిల్లీ మెడలు వంచించి తెలంగాణ సాధించిన కీర్తి తమదేనని, అధికారంలో పదేళ్లపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన ఘనత కూడా తమదేనని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్షంగా కోట్లాది ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ స్వీయ రాజకీయ అస్థిత్వానికి ప్రతీకగా గులాబీ జెండా నిలుస్తుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలతో విడదీయలేని బంధాన్ని ఈ జెండా సూచిస్తుందని చెప్పారు. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిస్వార్థంగా పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో సాగిన రెండున్నర దశాబ్దాల ప్రయాణం చారిత్రాత్మకమని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతి పోరాటం, ప్రతి మలుపు తెలంగాణ చరిత్రలో చెరగని గుర్తుగా నిలిచిందన్నారు. త్యాగాలు, బలిదానాలతో సాధించిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదేనని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్, తెలంగాణ విధ్వంసం దిశగా వెళ్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మరోసారి ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తిరిగి పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. తెలంగాణ రక్షణ కోసం మరోసారి తెగించి పోరాడాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. ప్రజల ఆశయాలను కాపాడే బాధ్యత పార్టీపై ఉందని, అందరూ ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు పునరంకితం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ విజయమే లక్ష్యం



-మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు
-రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనే ఆకాంక్ష
-బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి
-ఓట్ల తొలగింపు కుట్రను అడ్డుకోవాలని పిలుపు

2

# ఇందిరమ్మ ఇండ్లపై... మంత్రి పొంగులేటి సమీక్ష

-భూ సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు
-లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
-నిజామాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 27 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సొంతింటి కల అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్లతో

2

# కాంగ్రెస్ విజయమే లక్ష్యం

మెదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 27 (మనప్రజాప్రతినిధి): రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీని ప్రధానిగా చూడడమే ప్రతి కార్యకర్త ధ్యేయంగా పెట్టుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. మీడియాతో మాట్లాడిన ఆయన, పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. బీజేపీ కుటిల యత్నాల్లో భాగంగా తెలంగాణలో సెక్యులర్ ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అడ్డదారుల్లో ఓట్లను తొలగించే చర్యలను అడ్డుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం, పనితీరుపై



ఎలాంటి రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి బీఎల్ఏల పాత్ర కీలకమని చెప్పారు. ప్రతి బూత్ వద్ద పార్టీ బలాన్ని పెంచేందుకు ప్రత్యేక వ్యూహాలతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రజాపాలన సాగుతోందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని అనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు.రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఇది సాధారణ విషయం కాదని, పెట్టుబడిదారులు తెలంగాణపై నమ్మకం ఉంచుతున్నారనే విషయాన్ని ఇది స్పష్టం చేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో 2023 ఫలితాలను మళ్లీ పునరావృతం చేయాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో కార్పొరేషన్ పదవుల భర్తీ జరుగుతుందని తెలిపారు. నాయకులు తమ సమయంలో ఎక్కువ భాగాన్ని పార్టీ బలోపేతానికి కేటాయించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠంగా ఉంటేనే భవిష్యత్తులో విజయాలు సాధ్యమవుతాయని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# యూట్యూబ్ జర్నలిజం...



**-నైతిక విలువలు ప్రశ్నార్థకమేనా?**
**-డిజిటల్ యుగంలో వార్తా ప్రసారాలు**
**-వేగం వర్సెస్ విశ్వసనీయత**
**-సంచలనాల కోసం పాకులాట**
**-యూట్యూబ్ చానెళ్లకు నియంత్రణా సంస్థల ఆవశ్యకత**

ఏప్రిల్ 27 (మనప్రజాప్రతినిధి): సాంకేతిక విప్లవం పుణ్యమా అని సమాచారం నేడు చేతివేళ్లపైకి వచ్చేసింది. ఒకప్పుడు వార్త తెలియాలంటే మరుసటి రోజు ఉదయం పేపర్ వచ్చే వరకు లేదా టీవీలో బులెటిన్ వేసే వరకు వేచి చూడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు యూట్యూబ్ పుణ్యమా అని నిమిషం నిమిషానికి అప్‌డేట్స్ అందుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఒక జర్నలిస్టుగా మారిపోతున్నారు. ఈ క్రమంలోనే 'యూట్యూబ్ జర్నలిజం' అనే కొత్త ఒరవడి పుట్టుకొచ్చింది. వేగంగా వార్తలను చేరవేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ నైతిక విలువల విషయంలో మాత్రం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. వార్త అంటే కేవలం సమాచారం మాత్రమే కాదు అది సామాజిక బాధ్యత అన్న విషయాన్ని చాలా మంది విస్మరిస్తున్నారు. యూట్యూబ్ చానెళ్లలో ప్రస్తుతం ప్రధానంగా కనిపిస్తున్న సమస్య 'క్లిక్ బైట్' సంస్కృతి. వ్యూస్ పెంచుకోవడానికి, తద్వారా వచ్చే ఆదాయం కోసం థంబ్‌నెయిల్స్‌పై అసత్య ప్రచారాలు చేస్తున్నారు. లోపల ఉన్న సమాచారానికి బయట కనిపించే హెడ్డింగ్‌కు పొంతన ఉండటం లేదు. ముఖ్యంగా సినీ సెలబ్రిటీల వ్యక్తిగత విషయాలు, రాజకీయ నాయకులపై అసభ్యకరమైన వ్యాఖ్యలతో కూడిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. సంచలనం కోసం నిజాన్ని నిర్ధారించుకోకుండానే వార్తలు ప్రసారం చేయడం వల్ల సామాన్యుల్లో అయోమయం నెలకొంటోంది. బాధ్యతాయుతమైన జర్నలిజం అంటే నిజాన్ని నిష్పక్షపాతంగా చెప్పడం. కానీ నేడు యూట్యూబ్ వేదికగా జరుగుతున్న ప్రసారాల్లో వ్యక్తిగత దూషణలు, పక్షపాత వైఖరి ఎక్కువగా కనిపిస్తున్నాయి.ప్రధాన స్రవంతి మీడియాలో ఒక వార్త ప్రసారం కావాలంటే ఎడిటోరియల్ బోర్డు ఉంటుంది. అక్కడ వార్త సాధికారతను పరిశీలిస్తారు. కానీ యూట్యూబ్‌లో అటువంటి నియంత్రణ ఏదీ లేదు. ఎవరికి తోచింది వారు మాట్లాడటం, ఎదుటివారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కథనాలు అల్లడం పరిపాటిగా మారింది. దీనివల్ల వృత్తిపరమైన జర్నలిజం ప్రతిష్ఠ దెబ్బతింటోంది. కేవలం వ్యూస్ కోసం సమాజంలో విద్వేషాలు రగిల్చేలా మాట్లాడటం, మతపరమైన అంశాలను వివాదాస్పదం చేయడం



ప్రమాదకరంగా మారుతోంది. నిష్పాక్షికంగా ఉండాల్సిన వార్తా వేదికలు నేడు ఒక వర్గానికి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా పనిచేస్తూ అజెండా జర్నలిజానికి తెరలేపుతున్నాయి.జర్నలిజంలో ఉండాల్సిన ప్రాథమిక సూత్రం నిజాయితీ. ఒక వ్యక్తిపై ఆరోపణ చేసేటప్పుడు సదరు వ్యక్తి వివరణ తీసుకోవడం కనీస ధర్మం. కానీ చాలా యూట్యూబ్ చానెళ్లు ఏకపక్షంగా కథనాలు వండుతున్నాయి. దీనివల్ల అమాయకులు బలవుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి వార్తను నిజమని నమ్మే ప్రజలు ఆ వార్త ప్రభావంతో తప్పుడు నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యూట్యూబ్ వార్తల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అక్కడ ఉన్న ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రసారాలు చేయడం సామాజిక నేరమే అవుతుంది. విలువలతో కూడిన సమాచారం అందించినప్పుడే ఆ చానెల్‌కు దీర్ఘకాలంలో గుర్తింపు ఉంటుంది.యూట్యూబ్ జర్నలిజం అనేది ఒక శక్తివంతమైన ఆయుధం. దాన్ని ఎలా వాడుతున్నామన్నదే ముఖ్యం. నైతిక విలువలతో కూడిన జర్నలిజం సమాజ మార్పుకు దోహదపడుతుంది. అసత్యాలకు స్వస్తి పలికి వాస్తవాలను నిర్భయంగా చెప్పే స్థాయికి డిజిటల్ మీడియా ఎదగాలి. ప్రజలు కూడా సోషల్ మీడియాలో వచ్చే ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా విచక్షణతో ఆలోచించాలి. విలువల లేని జర్నలిజం సమాజానికి హానికరం. కాబట్టి రేపటి తరం జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించి వృత్తి గౌరవాన్ని కాపాడతారని ఆశిద్దాం. అప్పుడే యూట్యూబ్ చానెళ్లు ప్రజాస్వామ్యానికి నిజమైన అండగా నిలుస్తాయి. నిజమే వార్త కావాలి, అదే సమాజానికి హితవు కావాలి.

# ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి పొంగులేటి సమీక్ష

మెదటి పేజీ తరువాయి



సమావేశం నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారం, భూభారతి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంకల్పం సాకారం కావాలంటే అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి అర్హుడికి ప్రయోజనం చేరేలా వ్యవస్థ పనిచేయాలని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా పనులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధుల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ వంటి రెవెన్యూ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు పెండింగ్ సమస్యలను క్లియర్ చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సూచించారు. భూభారతి కార్యక్రమం అమలు సమర్థవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, హౌసింగ్, రెవెన్యూ శాఖల అధికారులు కూడా హాజరయ్యారు. అధికారులు తమ నివేదికలను సమర్పించి ప్రస్తుత పరిస్థితులపై వివరాలు అందించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూ సమస్యల పరిష్కారం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. పథకాలు సమర్థవంతంగా అమలు కావడం ద్వారా అర్హులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు

# ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్‌తో ప్రధాని భేటీ

**-ప్రజారోగ్య రంగంలో సేవలపై ప్రశంసలు**
**-జీవిత పోరాటం ప్రేరణాత్మకమని వ్యాఖ్య**
**-విధాన రూపకల్పనకు సూచనలు అందిస్తారని అభిప్రాయం**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (మనప్రజాప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్ ను కలిశారు. ఈ భేటీ సందర్భంగా ఆయన చేసిన సేవలను ప్రధాని ప్రశంసించారు. ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్ వ్యక్తిగత జీవిత ప్రయాణం ఎంతో ప్రేరణాత్మకమని ప్రధాని పేర్కొన్నారు. ఎదురైన ప్రతి సవాలు ఆయనను మరింత బలపరిచిందని, సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని పెంపొందించిందని తెలిపారు. ప్రజారోగ్య రంగం, ఇమ్యునాలజీ పరిశోధనల్లో ఆయన చేసిన కృషి విశేషమని ప్రధాని అభినందించారు. సమాజంలోని సమస్యలను పరిష్కరించే దిశగా ఆయన చేసిన

3

# పాకిస్థాన్‌లో ఉగ్ర నేత హత్య

**-లష్కరే అగ్ర కమాండర్ అఫ్రిదీ కాల్పుల్లో మృతి**
**-ఉగ్రవాదులపై వరుస టార్గెట్ దాడులు**
**-భద్రతా పరిస్థితులపై అనుమానాలు**



3

# శాసనసభ ప్రాంగణం ఆధునికీకరణకు వేగం

**-పార్లమెంట్ తరహా సెంట్రల్ హాల్ ఏర్పాటు నిర్ణయం**
**-సభ్యుల గౌరవం, గోప్యతకు ప్రాధాన్యత**
**-భద్రత, సౌకర్యాల సమగ్ర బలోపేతం**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, ఏప్రిల్ 27 (మన ప్రజాప్రతినిధి): తెలంగాణ శాసన సభ ప్రాంగణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి,



దేశ స్థాయి ప్రమాణాలకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శాసనసభ ప్రాంగణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ

3

# ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్‌తో ప్రధాని భేటీ



తరువాయి భాగం

పరిశోధనలు ప్రాముఖ్యత కలిగినవని చెప్పారు.ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్ చేసిన అధ్యయనాలు, శాస్త్రీయ పరిశోధనలు భవిష్యత్తులో విధాన రూపకల్పనకు ఉపయోగపడతాయని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఆరోగ్య రంగంలో మరింత మెరుగైన విధానాలను రూపొందించేందుకు ఆయన సూచనలు కీలకంగా మారనున్నాయని తెలిపారు. ఈ భేటీ సందర్భంగా ప్రజారోగ్య రంగ అభివృద్ధి, పరిశోధనలకు ప్రాధాన్యత పెంపు వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. శాస్త్రవేత్తల అనుభవాన్ని పాలనలో ఉపయోగించాలనే దృక్పథాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్ వంటి శాస్త్రవేత్తలు దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. వారి అనుభవం, పరిశోధనలు సమాజానికి మరింత మేలు చేసే దిశగా ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

# శాసనసభ ప్రాంగణం ఆధునికీకరణకు వేగం



తరువాయి భాగం

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రణాళికలపై చర్చించారు. శాసనసభ ప్రాంగణం సభ్యుల గౌరవాన్ని ప్రతిబింబించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషించే ప్రజాప్రతినిధులకు తగిన వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమావేశాల సమయంలో సభ్యులకు గోప్యత ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే పార్లమెంట్ తరహాలో సెంట్రల్ హాల్ ఏర్పాటు చేయడం ద్వారా సభ్యుల మధ్య చర్చలు, పరస్పర సంభాషణలకు అనువైన వేదిక కల్పించాలని ఆదేశించారు. ఈ సెంట్రల్ హాల్‌ను రాబోయే సమావేశాల నాటికి సిద్ధం చేయాలని అధికారులకు గడువు నిర్దేశించారు. సభ్యుల సౌకర్యాలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రత్యేక మెంబర్స్ క్లబ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సభ్యులు విశ్రాంతి తీసుకునేలా, సమావేశాలకు సిద్ధమయ్యేలా, పరస్పరం చర్చించుకునేలా ఈ క్లబ్ ఉపయోగపడాలని తెలిపారు. అలాగే ప్రస్తుత శాసనసభ భవనం, పాత మండలి భవనాల వారసత్వ విలువను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ నిర్మాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం ద్వారా సభ్యులు శారీరకంగా చురుకుగా ఉండేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పనిబరువు మధ్య విశ్రాంతి, ఆరోగ్య సంరక్షణకు అనుకూల వాతావరణం అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు.భద్రతా పరంగా శాసనసభ ప్రాంగణాన్ని మరింత పటిష్టం చేయాలని సీఎం ప్రత్యేకంగా ఆదేశించారు. ఆధునిక సాంకేతికత ఆధారంగా సీసీ కెమెరాలు, ప్రవేశ నియంత్రణ వ్యవస్థలు, భద్రతా తనిఖీలను మరింత కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధుల భద్రతకు ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే సందర్శకుల ప్రవేశంపై కట్టుదిట్టమైన నియంత్రణ ఉండాలని చెప్పారు.ప్రాంగణంలో చేపట్టే అభివృద్ధి పనులు సమయానికి పూర్తయ్యేలా అధికారులు కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. శాసనసభ ప్రాంగణం దేశంలోని అత్యుత్తమ ప్రాంగణాల్లో ఒకటిగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

# హుజూర్‌నగర్ గ్రంథాలయానికి స్టడీ చైర్ల విరాళం



**-హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయంలో చదువుకునే విద్యార్థుల సౌకర్యార్థం బొద్దు గోవిందరావు గారు తన దాతృత్వాన్ని చాటుకున్నారుగ్రంథాలయానికి అవసరమైన స్టడీ చైర్లను ఆయన డొనేషన్ చేశారు**

మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్ :ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొని గోవిందరావు గారిని అభినందించారు ముఖ్య అతిథులు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ గారు మున్సిపల్ చైర్మన్, హుజూర్‌నగర్ తన్నీరు మల్లికార్జునరావు గారు మున్సిపల్ వైస్ చైర్మన్‌సుంకరి శివరాం యాదవ్ టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మరియు విద్యార్థులకు ఈ కుర్చీలు ఎంతోఉపయోగపడతాయని అతిథులు పేర్కొన్నారు నిరుపేద విద్యార్థులు ఇలాంటి దాతల సహకారం తోడైతే మరిన్ని మెరుగైన వసతులు కల్పించవచ్చని లకొనియాడారు విద్యార్థుల అవసరాలను గుర్తించి స్పందించిన బొద్దు గోవిందరావు గారికి గ్రంథాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ మోదాల కామేశ్వరి సైదులు గారు,రెండో వార్డ్ కౌన్సిలర్ కోడి ఉపేందర్ జ్యోతి గారు,మూడో వార్డు కౌన్సిలర్ సంపత్ రెడ్డి గారు, అజిజ్ పాషా గారు,సుబ్బరాజు గారు, సుదర్శన్ గారు,అనిఫ్ గారు,ఉత్తమ్ సార్ సోషల్ మీడియా, కొత్తూరు క్రాంతి కుమార్ గారు, యూసుఫ్ గారు,గ్రాధాలయ విద్యార్థులు పాల్గొన్నారు

# పాకిస్థాన్‌లో ఉగ్ర నేత హత్య



ఇస్లామాబాద్, ఏప్రిల్ 27 (మనప్రజాప్రతినిధి): పాకిస్థాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన కీలక వ్యక్తులపై వరుస దాడులు కొనసాగుతున్నాయి. లష్కరే తోయిబా అగ్ర కమాండర్, హఫీజ్ సయీద్ కు అత్యంత సన్నిహితుడిగా భావించే షేక్ యూనస్ అఫ్రిదీ ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రాంతంలో గుర్తుతెలియని దుండగుల కాల్పుల్లో హతమయ్యాడు. సమీపం నుంచి జరిపిన కాల్పుల్లో అఫ్రిదీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.గత కొంతకాలంగా పాకిస్థాన్‌లో భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉగ్రవాదులే లక్ష్యంగా ఈ దాడులు జరుగుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా కీలక నాయకులు, ప్రణాళికాదారులు టార్గెట్ అవుతున్న నేపథ్యంలో భద్రతా వ్యవస్థలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.గత నెలలో లాహోర్‌లో లష్కరే వ్యవస్థాపక సభ్యుడు అమీర్ హమ్జా పై కూడా దాడి జరిగింది. అయితే ఆయన తృటిలో ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఘటనలు ఉగ్రవాద సంస్థల అంతర్గత భద్రతపై ఆందోళనలు పెంచుతున్నాయి.ముంబై 26/11 దాడుల ప్రధాన సూత్రధారి హఫీజ్ సయీద్ కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న అబు ఖతల్ (ఖతల్ సింధీ) గత ఏడాది ఇదే తరహాలో హతమయ్యాడు. ఈ తరహా ఘటనలు ఉగ్రవాద వర్గాల్లో అస్థిరతను సూచిస్తున్నాయి.గత కొన్ని నెలల్లోనే లష్కరే, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి సంస్థలకు చెందిన కనీసం 30 మంది కీలక ఉగ్రవాదులు లాహోర్, కరాచీ వంటి నగరాల్లో అజ్ఞాత దుండగుల చేతిలో మృతి చెందారు. ఈ వరుస ఘటనలు పాకిస్థాన్‌లో భద్రతా పరిస్థితులపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.అదేవిధంగా, జైషే మహమ్మద్ అధిపతి మౌలానా మసూద్ అజార్ సోదరుడు తాహిర్ అన్వర్ కూడా ఇటీవల అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం గమనార్హం. ఈ పరిణామాలు ఉగ్రవాద సంస్థల భవిష్యత్తుపై అనిశ్చితిని మరింత పెంచుతున్నాయి.

# ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం ప్రమాణ స్వీకారం


**-గవర్నర్ కోటాలో నామినేషన్ ద్వారా కీలక మార్పులు**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కార్యక్రమం**

**-రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్న వేడుక**



హైదరాబాద్, ఏప్రిల్ 27 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యత కలిగిన పరిణామంగా మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ అయిన వీరికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన చాంబర్‌లో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా హాజరై కొత్త సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో పాల్గొనడం ద్వారా ప్రభుత్వం ఈ నియామకాలకు ఇచ్చిన ప్రాధాన్యత స్పష్టమైంది. గవర్నర్ కోటాలో జరిగిన ఈ నియామకాలు శాసనమండలి రాజకీయ సమీకరణాల్లో కీలక మార్పులకు దారితీసే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఈ సందర్భంగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డాక్టర్ వివేక్ వెంకటస్వామి పాల్గొని కొత్త ఎమ్మెల్సీలకు అభినందనలు తెలిపారు. అలాగే శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇతర ప్రజాప్రతినిధుల్లో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా హాజరై అభినందనలు తెలిపారు. ఈ వేడుక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రమాణ స్వీకారం అనంతరం అజారుద్దీన్, కోదండరాం తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామని, శాసనమండలిలో ప్రజల వాణిగా నిలుస్తామని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, అభివృద్ధి అంశాలపై మరింతగా పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం తెలంగాణ రాజకీయాల్లో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది. గవర్నర్ కోటాలో



జరిగిన ఈ నియామకాలు ప్రభుత్వానికి శాసనమండలిలో మరింత బలం చేకూర్చే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. భవిష్యత్తులో విధానాల అమలు, చర్చల్లో ఈ సభ్యుల పాత్ర కీలకంగా ఉండబోతోందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మేడే కార్మిక వర్గ ఐక్యతకు ప్రతీక




మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:రాష్ట్ర ప్రభుత్వం కార్మిక దినోత్సవ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పెంచాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ కోరారు. పట్టణంలోని శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేడే కార్యక్రమాలను పట్టణంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్త బస్టాండ్ ఆవరణం నుండి భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ర్యాలీలో కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజాసంఘాలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మేడే రోజు కార్మిక వర్గ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, కార్మికుల హక్కుల సాధనలో ఈ దినానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, సభలు, జెండా ఆవిష్కరణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కనీస వేతనాల అమలు, భద్రతా చర్యలు, సంక్షేమ పథకాల సాధన కోసం కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కార్మికులు, సిఐటియు నాయకులు, ప్రజాసంఘాలు సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు కొమర రాజు, ములకలపల్లి పద్మ, కంచుపాటి రాంబాబు, ఉపతల వెంకన్న, నందిపాటి సైదులు, ఉప్పతల్ల రామకృష్ణ, కలకొండ వీరస్వామి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# రేపాక ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం

-హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం
-హిందువులందరూ ఏకం కావాలి
-ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా హిందూ సమ్మేళన కార్యక్రమం
-ఆర్ఎస్ఎస్ కరినగర్ జిల్లా బౌద్ధిక్ ప్రముక్ మాన్య రామ్ ప్రసాద్




మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 27 ఏప్రిల్ :రేపాక ఉపమండల కేంద్రం లోని ఓంకార్ ఫంక్షన్ హాల్ లో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు బొల్లం రామ్ సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు శ్రీ రాజు దేశ్ పాండే, ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్)ప్రధానవక్త కరినగర్ జిల్లా బౌద్ధిక్ ప్రముక్ మాన్య రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ రాజ్ దేశ్ పాండే మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు.హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని,హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు.ప్రధాన వక్తగా ఆర్ఎస్ ఎస్ కరినగర్ జిల్లా బౌద్ధిక్ ప్రముక్ మాన్య రామ్ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్ఎస్ఎస్. స్థాపన జరిగిందని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి,సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు.దేశభక్తి సంస్థ ఆర్ఎస్ఎస్ అని,దేశభక్తులను తయారుచేయటమే ఆర్ఎస్ఎస్ వందేళ్ళుగా చేస్తుందని వివరించారు.హిందూ చైతన్యంతో దేశంలో అన్ని రంగాలు పరిపుష్టం అయ్యాయని పేర్కొన్నారు.పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత,స్వదేశీ పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు.సమ్మేళనంలో విద్యార్థులచే వేయబడిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి.సామూహిక భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా,కోలాహలంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కరినగర్ జిల్లా సహ శారీరక్ ప్రముక్ ఎలిగేటి వంశీ, ఇల్లంతకుంట ఖండ వ్యవస్థ ప్రముక్ కాసుపాక కిషన్, ప్రధాన కార్యదర్శి బోల్గాం నర్సయ్య గౌడ్,కోశాధికారి వేములవాడ హరీష్,రేపాక గ్రామ సర్పంచ్ ఖాతా మల్లేశం,వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ చల్ల నవీన్ రెడ్డి, సోమరిపేట గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి భారతమ్మ, ఆరేపల్లి గ్రామ సర్పంచ్ మరిజ మోహన్ రావు నిర్వహణ సమితి సభ్యులు మధుసూదన్ రెడ్డి, బిల్ల సతీష్, గజగౌని శంకర్, దుద్దెడ రాజు, అవినాష్ ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలింగాపూర్ ఉప మండలంలో ఘనంగా హిందూ సమ్మేళనం






మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 27 ఏప్రిల్ :పెద్దలింగాపూర్ ఉపమండల లోని అనంతగిరి గ్రామంలో దుబ్బ రాజరాజేశ్వరి స్వామి దేవాలయంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు పండుగ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి బోయినపల్లి ఆశ్రమం శ్రీ శ్రీ శ్రీ ముక్తానంద స్వామీజీ, ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్)ప్రధానవక్త కరినగర్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ ముక్తానంద స్వామి జీ మాట్లాడుతూ హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని,హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని, సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు.హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని,హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు.ప్రధాన వక్తగా ఆర్ఎస్ ఎస్ కరినగర్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్ఎస్ఎస్. స్థాపన జరిగిందని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి,సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు.దేశభక్తి సంస్థ ఆర్ఎస్ఎస్ అని,దేశభక్తులను తయారుచేయటమే ఆర్ఎస్ఎస్ వందేళ్ళుగా చేస్తుందని వివరించారు.హిందూ చైతన్యంతో దేశంలో అన్ని రంగాలు పరిపుష్టం అయ్యాయని పేర్కొన్నారు.పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత,స్వదేశీ పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు.సమ్మేళనంలో విద్యార్థులచే వేయబడిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి.సామూహిక భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా,కోలాహలంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కరినగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు, ఇల్లంతకుంట ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్,ప్రధాన కార్యదర్శి కరికే నవీన్ కుమార్,కోశాధికారి కంకటి శ్రీకాంత్,అనంతగిరి గ్రామ సర్పంచ్ అరకాల నవీన్ కుమార్, సిరికొండ గ్రామ సర్పంచ్ గొడుగు విఠల్, తెలుగు వాణి పల్లె గ్రామ సర్పంచ్ వంచ చంద్రారెడ్డి, నిర్వహణ సమితి సభ్యులు పరకాల అజయ్, కోల సంతోష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట లో బిఆర్ఎస్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 27,: చేగుంట మండల కేంద్రంలో పలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెలంగాణ జెండాను ఎగురవేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణ రెడ్డి, పట్నం తనీషా. సీనియర్ నాయకులు సోమ సత్యనారాయణ. డిష్ రాజు. కుర్ర లక్ష్మీనారాయణ. జర్నల్ సింగ్. అలీ. వలప మహేష్. రాజేష్. అరిఫ్. మురడి లక్ష్మణ్. కట్ట శీను. పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.





దౌల్తాబాద్,మనప్రజాప్రతినిధి//ఏప్రిల్ 26):సూరంపల్లి గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించే పోచమ్మ బోనాలు ఈసారి అత్యంత వైభవంగా జరిగాయి. గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు లందకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ భక్తులు తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా యువకులు, మహిళలు, అక్కచెల్లెళ్లు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ వేషధారణలో మహిళలు బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించడం అందరినీ ఆకట్టుకుంది.గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు కలిసి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. భక్తులు గ్రామానికి శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమం సందర్భంగా సాంప్రదాయ సంగీతం, నృత్యాలతో గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణంలో నెలకొన్నది.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 27: రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం చేగుంట మండలం గొల్లపల్లి గ్రామం లో శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కు చెందిన, సహాయ ప్రొఫెసర్ డా. డి. కార్తిక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా రైతులు కార్యక్రమంలో పాల్గొని, శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడి,తమ సమస్యలను వివరించారు. రైతులకు శాస్త్రవేత్తలు పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు.డా. డి. కార్తిక్, డా. మహేష్ మాట్లాడుతూ పంటలలో సమతుల్య ఎరువుల వినియోగం అవసరమని, విశ్వవిద్యాలయం సూచించిన,విత్తన రకాలనే ఉపయోగించాలని వారు సూచించారు. అధికంగా యూరియా వాడకం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, కాబట్టి యూరియా వినియోగాన్ని తగ్గించి సమతుల్య పోషకాలు అందించే విధానాలను అనుసరించాలని రైతులకు సూచించారు.అలాగే పంటల వ్యవిధీకరణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, ఒక్క పంటపై ఆధారపడకుండా పలు పంటలను సాగు చేయాలని తెలియజేశారు. భవిష్యత్తులో సుస్థిర వ్యవసాయం కోసం సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటుకై దళిత బహుజన సంఘాల వినతి



మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 27:మెదక్ జిల్లా కేంద్రంలో దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటు కోసం ఒక ముఖ్యమైన వినతి కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా, వివిధ సంఘాల ప్రతినిధులు రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ గుమ్మడి వెన్నెల 'గద్దర్'తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్‌ను కలిసి తమ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, దళిత బహుజనుల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం సమయానుకూలమని పేర్కొన్నారు. మెదక్ జిల్లా ప్రజల తరఫున మహనీయుల జ్ఞాపకార్థం ప్రజలకు స్ఫూర్తినిచ్చే విధంగా ఈ విగ్రహాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు.ప్రత్యేకంగా ప్రజాగాయకుడు గద్దర్ అన్న విగ్రహాలను మెదక్ జిల్లాలో ప్రతిష్టించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. గద్దర్ అన్న మెదక్ నేలపై పుట్టిన గొప్ప ప్రజానాయకుడు కావడంతో, ఆయన విగ్రహం జిల్లాలో ఏర్పాటు చేయడం ద్వారా యువతకు పోరాట స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు. ప్రజా ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన ఆలోచనలు తరతరాలకు చేరాలని అభిలషించారు.ఈ వినతి కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి, అంబేద్కర్ సంఘం, బహుజన సంఘాలు, కేవీపీఎస్, సీఐటీయూ, సీపీఎం, సీపీఐ, డీబీఎఫ్, మాల మహానాడు తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అన్ని సంఘాలు ఒకే వేదికపై చేరి తమ ఐక్యతను చాటడం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో రాష్ట్ర మాలల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బొమ్మల మైసయ్య, వరిగుంటం పెంటయ్య, మాసాయిపేట మల్లేశం, దుర్గయ్య, డీబీఎఫ్ సంజీవులు, కొంగర నరహరి, సురేష్, నగసంపల్లి సర్పంచ్ దండం సుశీల, తెలంగాణ రాష్ట్ర మినిస్ట్రియల్ స్టాఫ్ రాష్ట్ర సలహాదారు మన్నే సత్యనారాయణ, మెదక్ జిల్లా అధ్యక్షుడు దొబ్బుల రవీందర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.నాయకులు కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో, విగ్రహాల ఏర్పాటు కోసం తగిన ప్రదేశాలను గుర్తించి, ప్రభుత్వ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ప్రతిపాదనను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మొత్తానికి, ఈ కార్యక్రమం మెదక్ జిల్లాలో దళిత బహుజన సంఘాల ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. మహనీయుల ఆశయాలను నిలబెట్టే దిశగా ఈ విగ్రహాల ఏర్పాటు ఒక చారిత్రక అడుగుగా నిలవాలని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# సూరంపల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు



దౌల్తాబాద్,మనప్రజాప్రతినిధి//ఏప్రిల్ 26):సూరంపల్లి గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించే పోచమ్మ బోనాలు ఈసారి అత్యంత వైభవంగా జరిగాయి. గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు లందకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ భక్తులు తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా యువకులు, మహిళలు, అక్కచెల్లెళ్లు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ వేషధారణలో మహిళలు బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించడం అందరినీ ఆకట్టుకుంది.గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు కలిసి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. భక్తులు గ్రామానికి శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమం సందర్భంగా సాంప్రదాయ సంగీతం, నృత్యాలతో గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణంలో నెలకొన్నది.











# బి.ఆర్.ఎస్ పార్టీ ఘనంగా ఆవిర్భావ దినోత్సవవేడుకలు



మనప్రజాప్రతినిది// అక్బర్పేట్ భూంపల్లి: ఆల్మస్పూర్ గ్రామంలోబి ఆర్ ఎస్ పార్టీ ఘనంగా ఆవిర్భావ దినోత్సవవేడుకలు. గ్రామంలో 25 సంవత్సరాలు నుండి 26వ సంవత్సరములకు అడుగుపెట్టినటువంటి బి ఆర్ఎస్ పార్టీ.కారు మబ్బులతో కమ్ముకుపోయిన ప్రపంచానికి వెలుగునిచ్చే సూర్యులు ,ఆల్మస్ పూర్ గ్రామ అభివృద్ధి ప్రదాత,ఆపద్బాంధవులు ,ఎల్లవేళలా అభివృద్ధి కొరకు పాటుపడే అవిశ్రాంత శ్రామికులు ,ప్రజల మనుసులు ,గారిబోల్ల లీడర్స్ ,జనహృదయ నేతలు ఆల్మస్ పూర్ బి ఆర్ ఎస్ సీనియర్ నేతలు. గ్రామసర్పంచ్ మీరపురం పద్మమల్లేశం.జి చంద్రం.గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వి నర్సింహారెడ్డి. సి ఎచ్ అంజయ్య. యం నర్సిములు. మాజీ సర్పంచ్ మంజుల నర్సింహారెడ్డి.రెడ్డిపల్లి జయరాములు. నాగురం శ్యామల పురుషోత్తం.

# గ్రామ సింహాలు కలిసి ఐదుగురికి గాయాలు



మనప్రజాప్రతినిధి//చేగుంట ఏప్రిల్ 27,:నార్సింగి : గ్రామ సింహం స్వైరవిహారం చేస్తూ నలుగురిని కరిచిన సంఘటన మండల కేంద్రంలోని 1 వ వార్డు లో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి గల్లి లో ఆడుకుంటున్న చిన్నారిని ఒక కుక్క కరిచి అక్కడి నుంచి చాకలి గల్లీ లో వెళ్ళి అక్కడ ముగ్గురిని కరిచింది. గ్రామస్థులు కుక్కను పట్టడానికి ప్రయత్నించగా అక్కడి నుంచి పారిపోయింది. వెంటనే తీవ్ర గాయాలైన నలుగురు బాధితులను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తీసుకుని వెళ్లారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయానికి వైద్య అధికారులు లేకపోవడం, ఎం.ఎల్.టి మాత్రమే ఉండడం తో ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు. మండల వైద్య అధికారి (మహిళ) ఆరోగ్య సమస్య వల్ల దీర్ఘ కాలం సెలవులో ఉండడం, మరో వైద్యుడు కూడా సోమవారం సెలవు పెట్టడం తో, సరైన వైద్యులు లేకపోవడం తో కోపాన్ని వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఒక మహిళా డాక్టరు దీర్ఘ కాలం సెలవు లో ఉన్నా, పై అధికారులు ఆమె స్థానంలో మరో వైద్యురాలిని నియమించక పోవడం తో గర్భవతులు, మహిళా రోగులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని వాపోయారు. ఈ రోజు సమయానికి ఆరోగ్య కేంద్రంలో సరైన వైద్యుడు అందుబాటులో లేకపోవడం తో ఎం.ఎల్.టీ ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం మెదక్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోవాలని సూచించారు. మెదక్ వెళ్ళడానికి 108 వాహనం కోసం చూడగా నార్సింగి కి చెందిన వాహనం మెదక్ వెళ్లగా వేచి చూడాల్సి వచ్చింది. దాదాపు గంట వేచి చూసిన తరవాత చేగుంట నుంచి 108 వాహనం రాగా అందులో మెదక కు వెళ్లారు. కుక్కల ను నివారించి, వాటి బెడద నుంచి గ్రామ ప్రజలను కాపాడాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మహిళా ఆరోగ్య వైద్యురాలిని ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పెట్రోల్ కొరతను నివారించండి

**ప్రభుత్వానికి మరియు అధికారులకు సిపిఐ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందులోనూ ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలో పెట్రోల్ బంకుల ముందు నో స్టాక్ బోర్డులు కన్పిస్తున్నాయని వాహన వినియోగదారులు తీవ్ర ఇక్కట్లు పాలౌవుతున్నారని అందువల్ల తక్షణమే పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత అటు ప్రభుత్వం పై ఇటు అధికారులపై ఉందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని పలు బంకులలో నో స్టాక్ బోర్డులు చూసి వినియోగదారులు ఇక్కట్లను తెలుసుకొని పాత్రికేయులతో మాట్లాడుతూ.... యుద్ధం జరిగినన్ని రోజులు నేరేడుచర్ల ప్రాంతంలో పెట్రోల్ కు డీజిల్ కు ఎలాంటి ఇబ్బంది జరగలేదని తీరా యుద్ధ ముగిశాక ఇప్పుడు పెట్రోల్ డీజిల్ కు ఇబ్బంది రావడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వారు గ్యాసుకు పెట్రోల్ కు డీజిల్ కు ఎలాంటి ఇబ్బంది లేదని తరచూ పత్రికా ప్రకటనలు గుప్పిస్తున్నారని కానీ వాస్తవానికి ప్రజలు ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని ఆ పార్టీకి చెందిన జిల్లా నేతలు తమతో వస్తే ప్రజల ఇబ్బందులు ఏమిటో చూపిస్తామని ఆయన అన్నారు కొంతమంది డీలర్లు కావాలని కృత్రిమ కొరతను సృష్టించి ప్రజలను ఇక్కట్ల పాలు చేస్తున్నారని వారం రోజుల కిందటి వరకు హార్వెస్టర్లకు వందలాది వేలాది లీటర్ల డీజిల్ సరఫరా చేసిన డీలర్లు ఇప్పుడు వాటితో అవసరం తీరిపోయాక పెట్రోలియం ఉత్పత్తులకు ఎందుకు కొరత ఏర్పడిందో అధికారులు వాకబు చేయాలని కొరత ఏర్పడితే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఏర్పడాలి గాని కొన్ని కొన్ని జిల్లాల్లో తీవ్రమైన కొరత ఉండటం కొన్ని జిల్లాల్లో లేకపోవడం ఏమిటి అని ఆ మతలబు ఎక్కడ ఉందోఅధికారులు మంత్రులు వాకబు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ప్రాంతంలో తక్షణమే అధికారులు స్పందించి పెట్రోలియం ఉత్పత్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టి ప్రజలను ఇబ్బందులకు పాలవ్వకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు పెట్రోల్ బంకులు పరిశీలించిన వారిలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఉన్నారు

# పెర్టీసైడ్ షాపులు బంద్ విజయవంతం




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 27: ఉత్పత్తిదారుల విధానాలను నిరసిస్తూ రాష్ట్ర ఫర్టిలైజర్స్ డీలర్ అసోసియేషన్ పిలుపు మేరకు చేగుంట లో మండల పెర్టిలైజర్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎరువుల సరఫరాపై ఎఫ్,పి,ఎల్ విధానాన్ని అమలు చేయాలని, లింక్ ప్రొడక్ట్ లేకుండా ఎరువులు అందించాలని,డీలర్లపై ఎరువులు, పురుగు మందుల స్టాక్ పాయింట్ నుండి తీసుకురావడానికి రవాణా ఖర్చులు డీలర్ల పై వేయడంతో, దానిని నిరసిస్తూ చేగుంట మండలంలోని పురుగుల మందు, ఎరువుల దుకాణ యజమానులు సోమవారం పట్టణ కేంద్రం లో షాపులు బంద్ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు, ఎరువులు, ఫెర్టిలైజర్ షాపుల బంద్ నిర్వహించామని,కంపెనీలు ఎరువులు, పురుగు మందుల విషయంలో ఏదో ఒక లింకు పెట్టడాన్ని స్వస్తి పలకాలని, కంపెనీ లు అవలంబిస్తున్న విధానం తో రైతులపై అధిక భారం పడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు మెదక్ రాములు, మిర్చకాయ వెంకటేషం, శ్రీకాంత్ యాదవ్, గంప రాజు, యట బాలకృష్ణ, గంప రాజు, ప్రశాంత్, గంగాధర్, బోయిని స్వామి, మహేష్, ఉప్పాల వెంకటేష్, నాగరాజు, రవి, రాజు, ప్రశాంత్, రాకేష్, రాజులింగం, సంజీవ్, అవినాష్, మధు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.


# యువత ఉజ్వల భవిష్యత్తుకు మాదకద్రవ్యాలే పెనుముప్పు
## సిరిసిల్ల పట్టణ సిఐ శ్రీనివాస్




మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల ఏప్రిల్, 27:దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన నేటి తరం యువత విషతుల్యమైన మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని సిరిసిల్ల పట్టణ సిఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "పిల్లల భద్రత - మాదకద్రవ్యాల రహిత తెలంగాణ" వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు యువత తమ ఆలోచనలను వ్యసనాల వైపు కాకుండా చదువు, క్రీడలు మరియు ఇతర సృజనాత్మక పనుల వైపు మళ్లించుకోవాలి. మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడం కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ఇందులో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన స్పష్టం చేశారు. చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.'ఈగల్' బృందం సేవలను వినియోగించుకోండిమాదకద్రవ్యాల నియంత్రణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' బృందం గురించి ఆయన వివరించారు.ఎక్కడైనా మాదకద్రవ్యాల రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే 8712671111 అనే ఫోన్ సంఖ్యకు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రక్షక భట సిబ్బంది, కళాశాల విద్యార్థులు మరియు స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం





మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.ప్రజా ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కలలు సాకారం అవుతున్న వేళ,చేర్యాల పట్టణంలోని ఎనమీదవ వార్డులో శ్రీమతి ఉట్లపల్లి రేణుక,ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి,పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి,నూతన గృహంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారి కి ఇల్లు ఇవ్వలేదని వారి ప్రభుత్వంలో తెలంగాణ దోపిడీకి గురైందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం...

**-కొనుగోలు కేంద్రంలో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ధాన్యం.....**
**-రైతులను పట్టించుకునే నాధుడే లేరా...**
**-సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి**



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,బచ్చన్నపేట, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.నెల రోజులుగా రైతులు వడ్లు కేంద్రాలకు తీసుకువస్తున్నప్పటికీ ధాన్యాన్ని ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనలేదని మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్కనాడు కూడా రైతుని ఇబ్బంది పెట్టిన రోజు లేదని గుర్తు చేశారు.కొనుగోలు కేంద్రాలలో వడ్లను తరలించి వారికి నలబై ఎనమిది గంటలలో డబ్బులు వేయడం జరిగిందని,ఏ ఒక్కరోజు రైతులను ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఎక్కడికక్కడ ధాన్యం నిలిచిపోయిందని, రైతులను పట్టించుకునే నాధుడు లేదని అన్నారు.వడ్లు కొంటే మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాల్సి వస్తుందని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కొనుగోళ్లు చేయడం లేదని ఆరోపించారు. ఒకవేళ వర్షం గనుక వస్తే ధాన్యం ఎక్కడికక్కడ తడిచిపోయి భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. మూడు రోజులలో కొనుగోలు కేంద్రాలలో నిలిచిపోయిన ధాన్యాన్ని తరలించకపోతే రైతులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల చిరకాల కోరిక నెరవేరుతుంది



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్టీసీ కార్మికుల చిరకాల కోరిక మేరకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులను,కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసినందుకు జనగామ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,చిత్రపటానికి పాలాభిషేక చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ బీసీ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ బనుక శివరాజ్ యాదవ్,పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న గొప్ప నిర్ణయం గురించి మాట్లాడడం జరిగింది. వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో సుమారు ముప్పై తొమ్మిది వేల మంది,ఉద్యోగులు,కార్మికులు ఆర్టీసీ లో పనిచేస్తూ ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ బెనిఫిట్స్ లేకుండా,పిఆర్సి లేకుండా,రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా,వారు పనిచేస్తున్న విషయాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గొప్ప నిర్ణయం తీసుకొని ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేయడం గొప్ప శుభ పరిణామం అని తెలియపరుస్తూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# దేశ వికాసానికి జనగణన కీలకం తహసీల్దార్ బండ కవిత



**దేశ అభివృద్ధి, సంపూర్ణ వికాసం సాధించడంలో జనగణన వివరాలు అత్యంత కీలకమని హుజూర్నగర్ మండల తహసీల్దార్ శ్రీమతి బండ కవిత పేర్కొన్నారు.**

మనప్రజాప్రతినిధి// హుజూర్ నగర్: హుజూర్ నగర్ రూరల్ ప్రాంతంలో మొదటి బ్యాచ్ జనగణన శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ఎలాంటి తప్పులు లేకుండా ప్రజల నుండి సరైన వివరాలు సేకరించి మొదటి విడత జనగణనను విజయవంతం చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కెవి సత్యనారాయణ, అమీమ్, ప్రధానోపాధ్యాయులు దాడి నర్సిరెడ్డి, జహూరే ఆలం, సూపర్వైజర్లు అత్తి వెంకటేశ్వర్లు, నరేష్, టెక్నికల్ సిబ్బంది యాదగిరి, ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బండ కవిత ప్రసంగించారు.

# జనగామ,చేర్యాల,సికింద్రాబాద్ నూతన బస్సు సర్వీస్ ప్రారంభం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. జనగామ నుండి చేర్యాల,సికింద్రాబాద్ వరకు వయా కడవేర్గు, రాంసాగర్,కొమురవెల్లి మార్గంలో నూతన బస్సు సర్వీస్ ఈరోజు ప్రారంభించబడింది. రాంసాగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అక్కినపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి,ముఖ్య అతిథిగా హాజరై బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ఈ కొత్త బస్సు సర్వీస్ ప్రారంభం వల్ల ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, విద్యార్థులు, ఉద్యోగులు,వ్యాపారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.గ్రామ ప్రజలు ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని కోరారు,జనగామ డిపో అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.సుమారు ముప్పై సంవత్సరాల తర్వాత జనగామ నుండి రాంసాగర్ గ్రామానికి బస్సు రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాంసాగర్ గ్రామ ఉపసర్పంచ్ ఏసీ రెడ్డి మల్లారెడ్డి,వార్డు సభ్యులు గంగుల ఐలయ్య,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్‌తో ప్రధాని భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (మనప్రజాప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్ ను కలిశారు. ఈ భేటీ సందర్భంగా ఆయన చేసిన సేవలను ప్రధాని ప్రశంసించారు. ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్ వ్యక్తిగత జీవిత ప్రయాణం ఎంతో ప్రేరణాత్మకమని ప్రధాని పేర్కొన్నారు. ఎదురైన ప్రతి సవాలు ఆయనను మరింత బలపరిచిందని, సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని పెంపొందించిందని తెలిపారు. ప్రజారోగ్య రంగం, ఇమ్యునాలజీ పరిశోధనల్లో ఆయన చేసిన కృషి విశేషమని ప్రధాని అభినందించారు. సమాజంలోని సమస్యలను పరిష్కరించే దిశగా ఆయన చేసిన పరిశోధనలు ప్రాముఖ్యత కలిగినవని చెప్పారు.ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్ చేసిన అధ్యయనాలు, శాస్త్రీయ పరిశోధనలు భవిష్యత్తులో విధాన రూపకల్పనకు ఉపయోగపడతాయని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఆరోగ్య రంగంలో మరింత మెరుగైన విధానాలను రూపొందించేందుకు ఆయన సూచనలు కీలకంగా మారనున్నాయని తెలిపారు. ఈ భేటీ సందర్భంగా ప్రజారోగ్య రంగ అభివృద్ధి, పరిశోధనలకు ప్రాధాన్యత పెంపు వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. శాస్త్రవేత్తల అనుభవాన్ని పాలనలో ఉపయోగించాలనే దృక్పథాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్ వంటి శాస్త్రవేత్తలు దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. వారి అనుభవం, పరిశోధనలు సమాజానికి మరింత మేలు చేసే దిశగా ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.



